సరదాకథ

# బుజ్జిగాడు జాక్‌పాట్ జిలేబి

శివం

ఠాణాలోని గంటల్లాగ ఘణేలు ఘణేలుమని గోడగడియారం గంటలు కొడుతూండగా మెళుకువ వచ్చి, ప్రక్కమీద నుంచి గోడవైపు తిరిగి ఓ కన్ను మూసుకునే గడియారం వైపు చూసాను. ఏడు గంటలు! అరమోడ్పు కళ్ళతోనే కేలండర్ వైపు చూసాను. ఆదివారం! 'అమ్మయ్య' అనుకుంటూ మళ్ళీ అటు తిరిగి నిద్రలోకి జారడానికి ఉపక్రమిస్తుండగా, ''లేవండి! లేవండి! ఇంత వరకూ నిద్రపోయింది చాలు! కాఫీ చల్లారిపోతోంది'' అంటూన్న శ్రీమతి కంఠం విన్పించింది.

''రామచంద్ర మహాప్రభో! ఆదివారంనాడు కూడా ఈ ప్రాణానికి సుఖం లేదుకదా!'' అని గొణుగుతూనే, కూర్చుని రెండు కళ్ళూ తెరిచేను.

స్నానం చేసి తలకు పిడప చుట్టుకుని అక్కడక్కడా ఇంకా నీటి బిందువులు ముత్యాల్లాగా మెరిసి పోతూండగా, రతీదేవిలాగ కన్పించింది గదిలోకి ప్రత్యక్షమయిన మా శ్రీమతి.

ఒక్కసారి ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసుకుని, ఆ అందాన్ని క్షణంపాటు ఆస్వాదించి, ఇంక బావుండదని దృక్కులను కాఫీ కప్పు మీదకు పంపించి, కుడిచేత్తో కాఫీ కప్పును అందుకుని, ఆమె తుర్రుమనకుండా వుండాలని ఎడమ చేత్తో నడుమును చుట్ట వెయ్యబోయేను..

''బావుంది, పాచి మొహంతో సరసం'' అంటూనే పక్క లంగలో వెనకకు జరిగి, ''కాఫీ తాగేసి త్వరగా మొహం కడుక్కుని రండి, వేడివేడి ఇడ్లీలు వాయి దించుతున్నాను. అల్లప్పచ్చడీ, కారప్పొడీ కూడా చేసేను'' అనేసి, ఫ్రాంచేట్ల కళ్ళు చిట్లించి, వంటింటి వైపు పరుగులాంటి నడకతో వెళ్ళిపోయింది.

ఇవ్వాళ ఇంత గొప్పగా మన కార్యక్రమం ప్రారంభమయ్యిందంటే, జాతకంలోకి ఏ శుక్రుడో వుచ్చస్థానంలోకి ప్రవేశించి వుండి వుండాలని అనుకుంటూ, రెండు గుక్కలలో కాఫీని తాగేసి, సిగరెట్ వెల్గించుకుని, రంగ ప్రవేశం చేసేను.

మరో పావుగంట తర్వాత డైనింగ్ టేబిలు వద్దకు వెళ్ళేసరికి, తమ తమ వంతు వాటాలను లాగించేస్తున్నారు మా 1, 2 నంబర్లు. ఊరికే కూర్చుంటే బావుండదని, 'శంకరా, భక్తవ శంకరా' అని రేడియోలో తర్చు వింటూండేపాటను ఆలాపించడం మొదలెట్టగానే, మా సుపుత్రులిద్దరూ తమతమ ప్లేట్లులందిపుచ్చుకుని, హడావుడిగా అవతలి గదిలోకి వెళ్ళిపోయారు. వెధవలకు డిస్కో పాటలు తప్ప మరో పాటలు రుచించవు కాబోల్ను, అని నాలో నేనే విచారిస్తూ, ఆ పాట మరో చరణం గుర్తుకు తెచ్చుకోడానికి ఇబ్బంది పడుతూ, బల్లపైన దరువు వేస్తూ వుండగా—

''వచ్చే! వచ్చే!'' అంటూ పళ్ళెంలో పొగలు కక్కుతూన్న ఇడ్లీలు నాలుగు ముందుంచి, మరో ప్లేటులో కారపుపొడి, అల్లపు చట్నీ వడ్డించి, నా ముందుకు తోసి, ''తింటూ వుండండి. మళ్ళీ వడ్డిస్తా'' అంటూ వంటింట్లోకి అదృశ్యమయిపోయింది శ్రీమతి.

కారపుపొడిని చూస్తే ప్రాణం లేచిరాని తెలుగువాడు ఎక్కడుంటాడు చెప్పండి? పచ్చిం బతుకులు అంటారుగాని, ఇల్లాలుకిఇట్లాంటివి చెయ్యడానికిఎప్పుడో గాని తీరుబడి చిక్కదుకదా? ఇంక కాఫీ హోటళ్ళు అంటారా? అవ్వికూడా తెలివి మీరిపోయి రేట్లు పెంచెయ్యడం నేర్చుకున్నాయిగాని, హాయిగా జిహ్వలేచి వచ్చేట్లు వడ్డించడం నేర్చుకోలేదు గదా!

పొగలు కక్కే ఇడ్లీని అల్లపు పచ్చడిలో ముంచి సేవిస్తే వచ్చే రుచి వేరు. కారపుపొడిలో పొర్లించి, సేవిస్తే వచ్చే రుచి వేరు. ఒకటి పీసపాటి వారి పద్యం విన్నట్లు వుంటే మరోటి అబ్బూరివారి పద్యం విన్నట్టు వుంటుంది. రెండూ హాయిగానే వుంటాయి. వీటిని ఆస్వాదించడం తెలుగు వారికి తెలిసినట్లు మరొకరికి తెలియదు గదా...... ఇట్లా ఆలోచనా తరంగాలలో తేలిపోతూ వుండగా మా శ్రీమతి ప్రవేశించి, ఖాళీగావున్న కుర్చీలో కూర్చుంటూ, "మరో వాయి దిగుతూ వుంది. నెమ్మదిగా తినండి. ఆదివారమేగా!'' అన్నది.

''అవును. ఆదివారమే. ఇవ్వాళ వుదయం సెషన్సు ఏమీలేవులే! వుంటేగింటేసాయంత్రం పెట్టుకుందాం'' అన్నాను, నాలుక కాలకుండా వడుపుగా ఇడ్లీలన్నీ వూదేసే ప్రయత్నం చేస్తూ.

''చట్నీ బాగా కుదిరిందా?''

''ఆహా! అద్భుతంగా వుందనుకో... ఇట్లాగే వచ్చే వారం కూడా పెసరట్, వుప్మా చేసేవంటే''—అన్నాను.

''ఓస్... ఇంతేకదా! అట్లాగే చేస్తాను. తొందరగా ఓ కోడల్ని ఇంటికి తెస్తే వారం వారం ఏం ఖర్మ... రోజూ చేసి పెడతాను.''

''తొందరపడకు... వాడూ ఏదో తేల్చుకోలేక ఇబ్బంది పడిపోతూన్నట్లున్నాడు పాపం! కొంచెం ఓపిక పట్టితే -''

''ఏం ఓపికండి! ఇప్పటికిపది పన్నెండుసంబంధాలొస్తే ఒక్కటీ నచ్చలేదంటాడు. 27 ఏళ్ళొచ్చాయి...హాయిగా రాజాలాంటి ఉద్యోగం చేస్తున్నాడు. ఇప్పుడు కాకపోతే మరి ఎప్పుడు చేసుకుంటాడంటాను''

''మాడుశాంతీ! ఆడపిల్ల అయితే ఖంగారుపడొచ్చు. మగ మహారాజు. ఓ సంవత్సరం అటు ఇటూ అయినా వాడికి నచ్చిన పిల్లనూ, మెచ్చినపిల్లనూ చేసుకుంటాడు'' అన్నాను ఖాళీ ప్లేటు వంక చూస్తూ.

''మీరు ఏరి కోరి మీకు ఇష్టమైన పేరు పెట్టుకున్నందుకైనా వాడు ఈ వయస్సుకి విజృంభించ వద్దండీ! పెళ్ళి చూపుల్లో కూడా ఆడదానిలాగా సిగ్గుపడి పోతాడు. అదే మన రెండో వాడు గోపీ గాడైతేనా!''

''సరిలే - వాడిసంగతే చెప్పావు? రోజుకో జట్టీ తెచ్చి పెడ్తున్నాడు, అడ్డమైన వాళ్ళను ప్రేమించేసి. మన బుజ్జిగాడు అట్టాంటి వాడు కాదే... వాడివన్నీ రాజా లాంటి గుణాలు... నిదానమే ప్రధానం అనే రకం......''

''ఏమో వీడు కూడా, మన రెండో వాడిలాగ కాకుండా, మనస్సులోనే ఎవరినైనా ప్రేమించి మీతో చెప్పలేక ఇదై పోతున్నాడేమో ఏమో... ఓ సారి పిల్చి కనుక్కోకూడదూ?'' అన్నది శ్రీమతి కళ్ళు చక్రాల్లా తిప్పుకుంటూ......

''ఒరేయి బుజ్జిగా......'' అని కేక వేసాను కథా కమామీషు ఏమైనా వుందేమో కనుక్కుందామని.

''వాడికి అంత వయస్సు వచ్చినా ఇంకా బుజ్జిగా అని పిలుస్తారేమిటి? అందరిలో కూడా అట్లా పిలుస్తోంటే వాడు మహా గోలపెట్టేస్తున్నాడు... స్నేహితులు నవ్వుతున్నారని! ఇట్లాగైతే వాడు తన అసలు పేరు కూడా మర్చిపోతాడు. హాయిగా పేరు పెట్టి పిలవరాదూ!''

''ఒరేయి సింగూ! నాయనా ఇట్లారా ఓ సారి'' అని మళ్ళీ కేకపెట్టేను... ప్లేట్‌లోని అల్లపు పచ్చడిని కొంచెం నాలిక్కి రాసుకుని.

''చిర్రుబుర్రు మనక నెమ్మదిగా మాట్లాడండి. ఇంకో వాయిఅయ్యిందేమో చూస్తా వుండండి.'' అంటూ

వంటింటిలోకి జారుకున్నది శ్రీమతి.

"ఒస్తున్నా నాన్నా!" అంటూ బుజ్జిగాడు అని పిలవబడే సింగ్ వచ్చేశాడు.

"ఒరేయి నాన్నా, అట్లాకూర్చో. నీతోమాట్లాడాలి" బహు మృదువుగా అన్నాను, ప్లేటులోని అల్లపు పచ్చడి వైపే చూస్తూ.

"ఫర్వాలేదు. చెప్పండి" అన్నాడు అప్పటికే టెన్నిస్ ఆటకోసం డ్రెస్సు చేసుకుని వున్న బుజ్జిగాడు.

"మరేంలేదు. నీకా చూస్తే 28 ఏళ్ళు వస్తున్నాయి. వచ్చిన సంబంధాలు అన్నీ తిరగ కొట్టేస్తున్నావు. అసలు నీకు కావలసిన పిల్ల ఎట్లా వుండాలి? మొహమాటం లేకుండా చెప్పెయ్యి" అన్నాను ప్రక్కనే నిలబడి వున్న వాడివైపు చూడటానికి ప్రయత్నిస్తూ.

"అన్నీ అమ్మకి తెలుసు నాన్నారూ!" అన్నాడు సిగ్గుతో వంకరలు తిరిగిపోతూ.

"అది సరేలేరా! ఇప్పటికి వచ్చిన పది, పన్నెండు సంబంధాలలో వక్కటీనచ్చలేదన్నావు. అంటేఅందంగా లేకనా, క్వాలిఫికేషన్సు లేకనా?"

"ఏమో... నాకు నచ్చలేదు... అంతే"


"అంటే - నచ్చడం అంటే ఎట్లావుండాలి, అమ్మాయి. రంభలాగో, ఊర్వశిలాగో వుండాలా? సినిమా స్టార్ లాగా వుండాలా? లేక సింఘాల్ పెయింటింగ్ లాగ వుండాలా? ఏదీ కాకుండాసింపుల్‌గా 'కంట్రీ గరల్' లాగా వుండాలా?"

"అదేం చెప్పలేను. నాకు నచ్చాలి. అంత వరకే నాకు తెలుసు!"

"అది కాదురా! నీ మనస్సులో నువ్వు ఏదో పెట్టుకుని చెప్పలేక పోతే మహా ఇబ్బంది అయిపోతుంది అందరికీ! నువ్వు ఎవ్వరినైనా ప్రేమిస్తున్నావా? అట్లాంటి వ్యవహారం ఏదైనా వుంటే చెప్పెయ్యి... ఆ అమ్మాయి ఎవరైనా సరే, మధ్య వర్తుల ద్వారా అడిగించేసి వ్యవహారం ఫైనల్ చేయించేస్తాం!"

వాడు ఇబ్బందిగా 'ఫీల్' అయిపోతూ, అక్కడ నుంచి ఎట్లా పారిపోవడమా అని ఆలోచిస్తున్నట్లు కన్పించింది. అందుచేత నేను ఇవ్వదల్చుకున్న ఉపన్యాసం - ఆట్టే కాలాతీతం చెయ్యకుండా ప్రారంభించేసేను.

"ప్రేమ వుంది చూసేవూ- అది చాలా గొప్పది. సిగ్గు పడవలసిందేమీ కాదురా! దాని ఘనతను చాటడానికే ఎందరో రచయితలు, రచయిత్రులు కథలు, నవలలూ వ్రాసి పారేస్తున్నారు. సినిమా వాళ్ళు కూడా శక్తివంచన లేకుండా వాళ్ళ సేవ వాళ్ళూ చేస్తున్నారు ప్రేమను



చిత్రీకరించడానికి! అటువంటి ప్రేమ నీకింత వరకు అందక పోవడం ఎంతో విచారకరం. ఇప్పటికైనా మించి పోయింది లేదు. తగిన అమ్మాయిని చూసి ప్రేమించెయ్యి. ఈ ప్రేమ వ్యవహారాలలో మందకొడివ్యవహారం పనికిరాదు. కాస్త ఉత్సాహం, చొరవా వుండాలి. అర్థమయ్యిందా? అన్నట్లు ఇక నుంచి ఆఫీసు అవ్వగానే టెన్నీసు గిన్నీసు కట్టిపెట్టేసి, అట్లా గుడివైపో, సినిమా హాలు వైపో వెళ్ళు. కావలసినంత మంది అందమైన అమ్మాయిలు కన్పిస్తారు. అదీకాదంటే అట్లా ఏ 'టైపు ఇన్స్టిట్యూట్' వైపన్నా వెళ్ళు. ఇప్పుడు వాటినిండా కన్పించేది ఆడవాళ్ళే. ఇందులో నీకు నచ్చిన అమ్మాయిని చూసుకుని మా చెవిన పడవెయ్యి. తర్వాత వ్యవహారం మేం నడిపిస్తాం...... ఏం తెల్సిందా?" అన్నాను.

"నాకు కావలసింది అందమైన అమ్మాయి కాదు నాన్నారూ. నన్ను అర్థం చేసుకుని, జీవితంలో నాతో సహకరించే అమ్మాయి......" అన్నాడు మా వాడు.

"భేషో! అక్షర లక్షల విలువ చేసే మాట అన్నావు. బాహ్య సౌందర్యం ముఖ్యం కాదు అన్నావు. సెభాష్! పైపై ఆకర్షణలకు, మెరుగులకు మోసపోకూడదురా! మనిషిలో వున్నతమైన సంస్కారం, సుగుణాలు ముఖ్యం. వీటినే ఆత్మ సౌందర్యం అంటారు. అందుకే పెళ్ళి ముందు వకరిని గురించి మరొకరికి క్షుణ్ణంగాతెలియాలి. ఒకరి నొకరు అర్థం చేసుకోవాలి... అప్పుడే -సంసారంలో సఖ్యత - సౌఖ్యం వుంటాయి - భార్యా భర్తల మధ్య -" అంటూ వుండగా మా శ్రీమతి లోపల్నుంచి వచ్చి "ఇంక చాల్లెండి మీ ప్రేమోపన్యాసం" అంటూ నా ప్లేటులో మరో నాలుగు వేడి ఇడ్లీలు వడ్డించి, మరో ప్లేటులో తను నాలుగువడ్డించుకుని కుర్చీలోకూర్చుంది కిలకిలా నవ్వేస్తూ. "ఎవరితో చెబుతున్నారు? వాడెప్పుడో పారిపోయేడు" అన్నది.

**అందం**

చెట్టును ప్రేమించి పూజించే
మనస్తత్వం ఎక్కడో—
అందం అక్కడే!

—కలువకొలను సదానంద

వెనుకకు తిరిగి చూద్దును కదా, మా బుజ్జిగాడు నా ప్రక్కనగాని వెనకగాని నిజంగానే లేడు. ఓ నిట్టూర్పు విడిచి ఎదురుగా వున్న అర్జంటు వ్యవహారాన్ని పూర్తి చేస్తూ వుండగా, మా శ్రీమతి నెమ్మదిగా, ముసిముసి నవ్వుల్తో అన్నది_ "మనం ఇవ్వాళ తెలుగు సినిమా చూస్తున్నాముట"


నా చెవులను నేనే నమ్మలేక పోయేను. మా ఆవిడ నాతో కలిసి సినిమా చూడటమా? నాలుగేళ్ళ క్రితం నాతో కలసి సినిమాకి ఈ జన్మలో రానని ఒట్టు పెట్టుకున్న శ్రీమతి, ఇన్నాళ్ళూ ఆ మాట మీదనే నిలబడిన శ్రీమతి, వక్కసారిగ తనంతట తాను నాతో సినిమాకి వస్తాననడం ఆశ్చర్యం కల్గించక మరేం చేస్తుంది?

"ఏమిటీ! నాతో కలిసి సినిమాకా? మీ అమ్మలక్కలు అంతా ఏమయిపోయారు? నేనునీతో ఇవ్వాళ ఎందుకు రావాలి? ఇవ్వేళ సాయంత్రం మా స్నేహితులతో సెషన్సుకి కూర్చోబోతున్నాను... తెల్సా?" అన్నాను ఎత్తిపొడిచే అవకాశాన్ని జార నివ్వకుండా.

"మీ చీట్లాట సెషన్స్‌కు ఏమొచ్చింది లెండి! ప్రతీ వారం వుండేదే కదా! ఇవ్వేళ సినిమాకి ప్రత్యేకమైన ప్రాముఖ్యం వుంది. శతదినోత్సవ వేడుకల సందర్భంగా బోలెడు బహుమతులు ఇస్తున్నారు. మన అదృష్టం బావుంటే ఏ రిఫ్రిజిరేటరో, టి.వి.యో రావచ్చును. ఇవ్వేళకి ఎల్లాగో తీరుబడి చేసుకుందురూ!" అన్నది స్వరంలో కొంచెం లాలనను రంగరించి.

"అదిసరే! ఒకళ్ళే వెళితే ఇవ్వరా? నేనే ఎందుకు రావాలంట?" అన్నాను కొంచెం కుతూహలంగా.

"ఎందుకు ఇవ్వరు? ఇస్తారు! కాని జంటగా వచ్చిన వాళ్ళకు ఈ బహుమతులే కాకుండా, కాశ్మీర్, సింగపూర్, కొలంబో మొదలైన ప్రదేశాలకి విమానయాన బహుమతులు వుంటాయట. మీరు ఎక్కడ తిరిగినా 5



1/2 కి ఇంటికి వచ్చెయ్యండి. ఇవ్వేళకు పిల్లలను ఇంటేని మాసుకోమంటాను. సరేనా?"

"సరే, కానియ్యి" అన్నాను అయిష్టాన్ని నటిస్తూ.

"ఉండండి. మరో డోసు కాఫీ తాగి వెళ్ళండి" అంటూ లేచి కాఫీ ఇచ్చింది. అది తాగేసి ఇవతల పడ్డాను.

అనుకున్నట్టే ఆరు గంటలకల్లా నేను మా శ్రీమతితో సహా సినిమా హాలుచేరుకున్నాను. జనం విపరీతంగా క్యూ లు కట్టి నిలబడి వున్నారు. ఏడు రూపాయిల టిక్కెట్లవద్ద బాగా పల్చగా వుండడం వల్ల అక్కడికెళ్ళి త్వరగానే రెండు టిక్కెట్లు అందుకునే సరికి, మా శ్రీమతి మొహం పండువెన్నెలలా వెలిగిపోసాగింది.

ఇంకా టైం వుంది గనుక అక్కడ వున్న వివిధ పోస్టర్లు, ఫోటోలు, ప్రకటనలు నెమ్మదిగా మాస్తూ వుండగా, నేను వులిక్కి పడేట్లు,

"ఏమండీ! మన బుజ్జిగాడు...... ఇంట్లో వుండకుండా సినిమాకి వచ్చేసాడు చూడండి." అన్నది మా శ్రీమతి అయిదు రూపాయిల క్యూలో మధ్యగా నిలబడి ఏదో పుస్తకం చదువుకుంటున్న మా వాడిని మాపిస్తూ.

"పోనీలే, ఇంట్లో చిట్టితల్లి, గోపీగాడు వుంటారు. నా మాటలుకొంచెం పని చేసినట్లున్నాయి. ఇన్నాళ్ళకు సినిమాకు వచ్చేడు." అంటూ అక్కడ పెద్ద పెద్ద అక్షరాలతో వున్న శతదినోత్సవ బహుమతుల ప్రకటన పైకి నా దృష్టిని మళ్ళించేను.

బహుమతుల లిస్టులో టి.వి.లు, ఫ్రిజ్‌లు, మిక్సీలు, కెమేరాలు, చేతిగడియారాలు, స్టౌలు, ఇవి కాక ఇంకా జాక్‌పాట్ బహుమతులు-అంటే విమాన యాత్రలు వున్నాయి. మా శ్రీమతి మేకు వేసి కొట్టినట్లు ఆ బహుమతుల లిస్టువద్దనే నిలబడిపోయి తన్మయత్వంతో ఒకటికి రెండు సార్లు చదువుతోంది.

జనం అంతా 5 రూపాయిల క్యూలో నుంచి వెల్లా వెదురయిపోతున్నారు. కౌంటర్ మూసేసేరు. 7 రూపాయిల కౌంటర్ ఎప్పుడో మూసేసేరు. ఆఖరు తరగతి టిక్కెట్లుఇంకా ఇస్తున్నట్లున్నారు. కొందరు ఆశావాదులు వెళ్ళి ఆ క్యూలోనే చివరగా నిలబడుతున్నారు.

ఇంక లోపలికి వెళ్దామని అనుకుంటూండగా, ఒక అమ్మాయి యవ్వనంతో మిసమిస లాడుతూన్నది నా వద్దకు వచ్చి, చిర్నవ్వుతో "ఏమండీగోపాల్‌ను ఎక్కడైనా మాసేరా" అన్నది తన చేతిలో వున్న రెండు టిక్కెట్ల వైపుచూసుకుంటూ.

"గోపాలా? ఓ మాగోపీగాడా? వాడు ఇంట్లో వున్నాడమ్మా!" అన్నాను.

ఆ అమ్మాయి కొంచెం చికాకుతో, "ఈ గోపాల్ ఎప్పుడూ ఇంతే... అన్నీ అబద్ధాలు, వక్కమాట నమ్మడానికి వీల్లేదు. సినిమాకి తప్పకుండా వస్తానని చూడండి ఎట్లా మోసం చేసేడో! ఇంక అతనితో జన్మలో మాట్లాడనని చెప్పండి" అంటూ విసవిస వెళ్ళిపోయింది మరో వైపు ఆ అమ్మాయి.

"మాసేవుటోయి మన ప్రబుద్ధుడి నిర్వాకం. ఇంతకూ ఎవరీ అమ్మాయి?" అన్నాను, అక్కడున్న కాఫీ కౌంటర్ వైపునడుస్తూ.

"మన గోపీగాడి క్లాసుమేటు లెండి. ఝాన్సీలక్ష్మి! మనవాళ్ళే! ఎక్కడో వుద్యోగం కూడా చేస్తోంది. బారా... ఈ రోజుల్లో ఆడవాళ్ళు ఎంత తెగించేసేరు!" అన్నది మా శ్రీమతి తెగ ఆశ్యర్యపడిపోతూ.

"తెగించడం ఏముందిలే! సరదాగా సినిమాకి [illegible] మనుకున్నారు. ఆ మాత్రం చొరవ ఈ కాలంలో వుండాలి లేవోయి... పూర్వం లాగా అనుకున్నావ్ ఏమిటి... ఎక్కడ వేసిన గొంగళి అంటేఅక్కడే పడి వుండటానికి" అన్నాను రెండు కాఫీలకి డబ్బులు ఇచ్చి.

కాఫీ సిప్ చేస్తూ, ఆ అమ్మాయి కోసం కళ్ళతోవెతక సాగాను... మా శ్రీమతి కూడా ఆ అమ్మాయినే మాస్తున్నట్లుంది. "ఏమండీ మాడండి! ఆ అమ్మాయి లక్ష్మి మన బుజ్జిగాడితో ఏదో చెబుతోంది... టిక్కట్లు మాపిస్తూ" అన్నది కుడిచేత్తో దూరంగా వున్న ఆమెను మాపుతూ.

మా బుజ్జిగాడు తెగ మొహమాట పడిపోతూ ఏదో చెబుతున్నాడు. ఆ అమ్మాయి వాడికి ఏదో నచ్చ చెప్పడానికి ప్రయత్నిస్తూంది.

"వాడు అయినా ఆ అమ్మాయితో సినిమాకి వెళ్తే బావుండును... పాపం, టిక్కెట్ వేస్టు అని బాధ పడిపోతోన్నట్లుంది" అన్నాను.

"సరిలెండి ...మనవాడికి అంత చొరవ కూడానా! రండి టైం అయిపోతోంది" అంటూ మా శ్రీమతి తొందర పెట్టేస్తూంటే, హాలులోపలకు నడిచి చీకట్లో సీట్ల నెంబర్ వెతుక్కుని కూర్చున్నాం.

ఎయిర్ కండిషన్డు హాలేమో చల్లగా, హాయిగా వుంది.

మా శ్రీమతి నా మొహం దగ్గరగా వంగి, "అదే మన గోపీగాడయితే ఎగిరి గంతేసి ఆ అమ్మాయిని లాక్కుని హాలులోకి పరిగెత్తేవాడు. అవునా?" అన్నది.

కొంచెం ప్రక్కకు జరిగి అందిన చెవిని ఆ చీకట్లో ముద్దుగా కొరికి "అవును కాబోల్ను" అన్నాను ... మరోసారి చెవి కోసం వెతుక్కుంటూ.

"అబ్బ! అందుకే మీ తో సినిమాకు రానవేది. హాల్లో వచ్చి కూర్చున్నామో లేదో సరసాలు మొదలా? అయినా వయస్సు వచ్చిన కొర్దీ యీపాడు జబ్బు ఏమిటమ్మా!" అన్నది రహస్యంగా.

"అదే వయస్సు గొప్పదనం. వయస్సు పెరిగిన కొద్దీ ప్రేమ కూడా పెరుగుతుందట- నువ్వు వినలేదు కాబోల్ను" అన్నాను.

"ఆ! చాల్లెండి మీ సూక్తులు! లైట్లు వెలిగాయి. కొంచెం చెయ్యి ఎడంగా తీసుకోండి" అని హెచ్చరించింది.

పుట్టిమునిగినట్లు లైట్లు వెలిగాయి. సినిమాహాలు ప్రొప్రయిటర్ వచ్చి చిన్న వుపన్యాసం దంచి ప్రముఖ నటీనటులకు దండలు వేసి, మెమెంటోలు అందచేసి మరోసారి అందరికీ కృతజ్ఞతలు చెప్పి వాళ్లను అవతలకు పంపించేశాడు. విశ్రాంతి సమయంలో ప్రేక్షకులకు లాటరీ బహుమతులు వుంటాయనీ, కొద్ది క్షణాలలో సినిమా ప్రారంభమవుతుందని చెప్పి తమా వేదిక దిగిపోయాడు. లైట్లు ఆరిపోయాయి. సినిమా ఆరంభ మయ్యింది.

[illegible] పది ఏళ్ళ నుంచీ శంకరాభరణం తప్ప మరో [illegible] సినిమాని చూసి వుండని నాకు హీరో, హీరోయిన్ల గంతులు, దేకుళ్ళు, దొర్లుళ్ళు, సర్కసుఫీట్లు

## స్వర కిరీటి

వీణ కాదది-
అమవస నిశిలో నింగినుండి నేలకు జాలువారిన
వెన్నెల సోన!
వీణాపాణి వేణీభరమునుండి ఇల వాలిన
సప్తస్వర పీయూషమది!
సతత హరిత భూమాత నాల్కమీదికి
జీవితకాలం సూదంటురాయిలా
వీణతో అవతరించిన ధ్రువతార!
స్వరభాస్వరాల రాగ పీయూషధార!



నిటాలాక్షుని జటాజూటంనుండి
నిత్య శ్రామికుల సేద తీర్చడానికి
ఇల జాలువారిన స్వరగంగ!

ధ్వని తరంగాల అంతరంగాల్ని అదుపుచేసే
అరుదైన మీ అరచేతులు వీణాపాణికి
స్వరహారతులు!
విద్వత్తు విద్యుత్తుగా సంతోష తరంగాలతో
రసిక జనావళిని స్పందింపజేసే మీ మానసవీణ
వినదించే
మధుర స్వరపరిమళాలకు శిరసువంచి వేనవేల
జోతలు!!

—చల్లా రామఫణి

(శ్రీ చిట్టిబాబు వీణావాదనం విన్నతర్వాత)

అత్యాశ్చర్యంగా వున్నాయి. ఇంక ఆ పాటలు కూడా డబ్బా రేకుల చప్పుడు లాంటి ఆర్కెస్ట్రాలో కలిసిపోయి వక్కమాట అర్థం కావడంలేదు. ఎక్కడో నచ్చిన చిన్న ప్రేమ ఘట్టంలో నేను కొంచెం ప్రక్కకి ఒరగబోగా, మా శ్రీమతి ఖాళీగావున్న అవతల కుర్చీలోకి జరగడం, నేను ఆవిడగారి కుర్చీని భర్తీ చెయ్యబోవడం, కొంపలు అంటుకుపోయినట్లు సినిమాహాలు వాళ్ళు 'విశ్రాంతి' అంటూ లైట్లు వేసెయ్యడం చేసేసారు.

సినిమాహాలు ప్రొప్రయిటర్ వేదికమీదకి వచ్చాడు. ఆ వెనకే యిద్దరు మనుష్యులు వచ్చి, ఒక చిన్న టేబిలును, కుర్చీని వేదిక ప్రక్కవైపుగా అమర్చి దిగిపోయారు. మరొక పెద్ద మనిషి పెద్ద అట్టపెట్టెను పట్టుకుని వేదిక ఎక్కి బల్లపైన వుంచి దిగిపోయేడు. ప్రొప్రయిటరుగారు చిత్ర నిర్మాతను, అనేకసార్లు ఉత్తమ నటుడుగా ఎన్నికైన ప్రముఖ హీరోను, ప్రముఖ వ్యాఖ్యాతను వేదిక పైకి ఆహ్వానించి, కార్యక్రమం జరిపించ వలసిందని కోరి, బ్రీఫ్‌కేసును బల్లపైన వుంచి దిగిపోయారు.

చిత్ర నిర్మాత హీరోగారిని ముందుగా జంటల నెంబర్లు మూడు తియ్యమని, పెద్ద పెట్టెలోవున్న చిన్న రేకు పెట్టెను ముందు పెట్టాడు.

హీరోగారు మూడు నంబర్లు తీసి టేబిలుపైన వున్న 3 ఖాళీ కవర్లలో సర్దారు. ఆ తర్వాత పెద్ద పెట్టెలోని

### మృత్తికా పరిమళం

దట్టంగా మబ్బు పట్టింది
జోరున వానా కురిసింది
అప్పటివరకు
గ్రీష్మ తాపానికి బీటలు
వారిన ఆ నేల హృదయం
ఒక్కసారి ఉప్పొంగింది
నిండుగా నిట్టూర్పు విడిచింది
కమ్మటి ఆ మృత్తికా పరిమళం
జగమంతా నిండింది
ఆ పరిమళపు సుగంధం
పొలం దున్నే హాలికుడికి తప్పితే
ఫ్యాన్ కింద పవ్వేసే
అయ్యగారికి ఏం తెలుసు?

—కల్పన

ఆరు నంబర్లు-విడి బహుమతులు తియ్యమనగా హీరో గారు తీసి, అక్కడున్న కవర్లలో పెట్టి, వేరేగా పెట్టి కుర్చీలో కూర్చున్నారు.

వ్యాఖ్యాత ముందుకొచ్చి చతురోక్తులతో చిన్న ఉపన్యాసం దంచి "ఇప్పుడు జంట నంబర్లలో ఒకరి తర్వాత ఒకరుగా ముగ్గురు అదృష్టవంతుల నంబర్లు ప్రకటిస్తున్నాం. నంబరు ప్రకటించిన జంట వేదికపైకి రావలసిందిగా కోరుతున్నాం." అని ప్రకటించి హీరోగారి వైపు తిరిగి వారు అందించిన ఒక కవరును తెరిచి, "మొదటి జంట నంబరు 16792,93" అన్నాడు.

నేను ఆదుర్దాగా మా నంబరు చూసాను. 15524,25. పెదవి విరిచి మా శ్రీమతి వైపు చూసాను. ఆమె చాలా వైరాగ్యంగా నవ్వింది. "ఇంకా వున్నాయిగా చూద్దాం లెండి!" ఆడవాళ్ళు గొప్ప ఆశావాదులు సుమా అనుకున్నాను.

బహుమతి పొందిన జంట వేదిక ఎక్కారు. భార్యాభర్తల లాగే వున్నారు. భార్య వయస్సు 30 వుంటాయి. ఆయనగారి వయస్సు 40లోపే వుండొచ్చును.

చిత్ర నిర్మాత ఆవిడ చేతిలోని టిక్కట్లను అందుకుని చూసి సంతృప్తిపడి వ్యాఖ్యాత వైపు తిరిగి "16792,93 నంబర్లు" అన్నాడు.

వ్యాఖ్యాత ముందుకొచ్చి చిత్ర నిర్మాత బ్రీఫ్‌కేసులోంచి తీసి యిచ్చిన కవరును హీరోగారి టేబిలు పైన పెట్టేడు.

హీరోగారు లేచి కవరును ముందుకొచ్చిన ఆమెగారి చేతిలో వుంచి జంటను అభినందించారు.

యండమూరి వీరేంద్రనాథ్
చీకటి ప్రపంచంపై తొలి తెలుగు నవల
మరణ మృదంగం
వెలువడింది! వెల: రూ. 30/-
అన్ని బుక్ స్టాల్స్‌లోనూ లభించును.
నవభారత్ బుక్ హౌస్ • కార్ల్‌మార్క్స్ రోడ్, విజయవాడ-2

ముస్తాబులో మార్పు!


సరిక్రొత్త
ఆకర్షణీయమైన సీసాలలో
లోధ్ర
బాధారహిత
ఆరోగ్యమును స్త్రీలకు
80 సంవత్సరములుగా
ఇచ్చుచున్నది.
ఉచిత వైద్య సలహాకు
ఈ కూపనును మీ వ్యాధి
వివరములతో పంపండి.
పేరు: ........................
విలాసము: ........................
........................PIN........
ఏజంట్లు:
శీతారామ జనరల్
స్టోర్స్. ఏజన్సీస్
విజయవాడ —సికిందరాబాద్
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

వ్యాఖ్యాత మళ్లీ హుషార్‌గా అందుకున్నాడు. "చూడండమ్మా! అదృష్టపు సంఖ్య బహుమానంగా వెయ్యిరూపాయిలు మీకు యిప్పుడు అందజేసాము. విమాన పర్యటనకు అర్హులు కావాలంటే మీరు రెండు ప్రశ్నలకు, మీ శ్రీవారు ఒక ప్రశ్నకు కరెక్టుగా జవాబులు యివ్వవలసి వుంటుంది. ఏ వక్క ప్రశ్నకు జవాబు తప్పినా మిగతా ప్రశ్నలు వుండవు. కరెక్టుగా చెప్పిన జవాబుకు ప్రత్యేక బహుమతులు కూడా వుంటాయి. మొదటి ప్రశ్న అడగమంటారా?"

ప్రేక్షకులు వూపిరి బిగపట్టుకుని చూస్తున్నారు, ఆమె ఏమి జవాబిస్తుందోనని.

వేదిక మీద వున్న అదృష్టపు జంట మొహ మొహాలు చూసుకున్నారు.

"పిచ్చిమొహం! అంత ఆలోచిస్తుందేమిటి? చెబుతా ననక!" అని గొణిగింది మా శ్రీమతి.

"సరే, అడగండి"-అదృష్టపు భార్యామణి.

"సినిమాలకు సంబంధించి అడగమంటారా, రాజకీయాలకు సంబంధించి అడగమంటారా?"

"సినిమాలకు సంబంధించే అడగండి" అన్నది ఆవిడ.

"తెలివైనదే సుమండీ, ఏమిటో అనుకున్నాను." అన్నది మా శ్రీమతి.

"తెలుగులో తయారైన మొదటి తెలుగు సినిమా ఏమిటో చెబుతారా?"

"సంపూర్ణ రామాయణం" అని టకీమని చెప్పింది ఆవిడ.

వ్యాఖ్యాత తన వద్ద నున్న కాగితంలోకి ఓసారి చూసి "కరెక్టు" అనగానే కరతాళ ధ్వనులు మారు మ్రోగాయి.

"ఈ ప్రశ్నకు సరియైన సమాధానం ఇచ్చినందుకు వారికి గ్యాస్ స్టౌ బహుమానం. బహుమతి కార్డును అందుకోండి. బహుమతిని అందులో వ్రాసి వున్న షాపులో నుంచి రేపు పొందవచ్చును" అంటూ హీరో వైపు చూసేడు వ్యాఖ్యాత.

హీరోగారు బ్రీఫ్‌కేసులోంచి తీసి ఆమెకు బహుమతి కవరును అందిస్తూండగా ఫ్లాష్ బల్బులు వెల్గాయి.

వ్యాఖ్యాత మళ్ళీ ముందుకు వచ్చి "రెండవ ప్రశ్నకి ప్రయత్నిస్తారా, వెళ్ళిపోతారా?" అన్నాడు.

"రెండవ ప్రశ్నేమిటి, అవకాశం వుంటే మూడో ప్రశ్న కూడా ప్రయత్నిస్తాం" అన్నది ఆమె చిర్నవ్వుతో

"సెభాష్! అదృష్టం తరుముకు వస్తూ వుంటే ఎవరు ఆపగలరు చెప్పండి. సరే. ఇదిగో రెండవ ప్రశ్న" అంటూ కాగితంలోకి చూస్తూ "తరచు రేడియోలో విన్పించే మధుర గేయం 'జగమే మారినది మధురముగా యీ వేళ, కలలూ కోరికలూ తీరినవి మనసారా' అనే పాటను ఘంటసాల పాడారు. దాని సాహిత్య కర్త ఎవరో చెప్పగలరా?" అడిగాడు.

ఆమె ఒక్కక్షణం భర్త మొహంలోకి చూసి, ఏదో ఆలోచించుకుని, "మల్లాది రామక్రిష్ణశాస్త్రిగారు" అని చెప్పింది.

మా శ్రీమతి తలపట్టుకుని "అయ్యో" అన్నది.

### కె.ఎల్. రావు స్మృతికి

సాగర గాంభీర్యంలాంటి విజ్ఞానం
సరిత్ప్రవాహంలాంటి చైతన్యం
జలధారలాంటి చల్లని మనస్సు
జల విద్యుత్తులాంటి జ్వలిత మేథస్సు

బీళ్ళువారిన పొలాల నోళ్ళకు
అమృత శీకరా లందించిన అపర భగీరథుడు
ఊసర క్షేత్రాలలో కేదార నాదాలు
పలికించిన అపూర్వ ప్రజ్ఞానిధి

సుఖజీవన గీతాల్ని పాడే
ప్రతి నీటిబొట్టూ అతని ఆత్మ
క్షుదాగ్ని జ్వాలల్ని ఆర్పే
ప్రతి తిండి గింజా అతని ఆశయం

మనిషి మనుగడ క్షణికం
మనీషి మానవత శాశ్వతం

—కె. దినకర్

వ్యాఖ్యాత "సారీ తప్పు చెప్పారమ్మా. సరియైన సమాధానం ఆరుద్రగారి సాహిత్యం. రెండో ప్రశ్నకి సమాధానం తప్పింది గనక మూడో ప్రశ్న వుండదు. అదృష్టం బావుంటే మళ్ళీ శతదినోత్సవాల వేడుకలో కల్సుకుందాం" అని నవ్వేసాడు.

దంపతుల జంట కూడా ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ వేదిక దిగి వెళ్ళిపోయారు.

చిత్ర నిర్మాత హీరోగారి వద్దకు వెళ్ళి "రెండో అదృష్టపు జంట నంబరు చెప్పండి" అన్నాడు.

నేను వూపిరి బిగపట్టి నా నంబరును మరోసారి చూసుకున్నాను. మా శ్రీమతి తన యిష్టదైవాల నందర్నీ ప్రార్థిస్తున్నది కాబోల్ను కళ్ళు మూసుకుని వున్నది.

హీరోగారు కవరు తెరచి "రెండవ అదృష్టపు జంట నంబర్లు 14321,22 " అన్నారు.

చిత్ర నిర్మాత ఆ కవరును వ్యాఖ్యాత చేతిలో పెట్టి "14321, 22" అని చెప్పి ప్రక్కకు తప్పుకున్నాడు.

"తమ అదృష్టాన్ని పరీక్షించుకోడానికి వెంటనే 14321,22 నంబర్లు గల జంట వేదిక పైకి రావాలి" అన్నాడు.

మా శ్రీమతి నా మొహం వైపు చూసింది. నేను తల వూపి వూరుకున్నాను. దీర్ఘమైన నిట్టూర్పు ఒకటి విడిచి, "మన మొహానికి ఇటువంటి అదృష్టం కూడానా" అని గొణిగింది.

వేదిక మీదకు వక యువకుడు, యువతి వుత్సాహంగా వచ్చారు.

వ్యాఖ్యాత ఆ యువకుని చేతిలోని టిక్కట్లు చూసి "14321, 22 నంబర్లు" అని చిత్ర నిర్మాతతో చెప్పి, ఆయన తలవూపిన మీదట "హీరో గారి వద్ద నుంచి రెండవ అదృష్టపు జంట బహుమానం వెయ్యి రూపాయిలు అందుకోండి" అన్నాడు.

హీరోగారు ముందుకొచ్చిన ఆ యువకుని చేతిలో ఒక కవరు వుంచి అభినందించారు.

వాళ్ళు కవరు అందుకోగానే వ్యాఖ్యాత ముందుకొచ్చి "ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, జాక్‌పాట్ బహుమానం కోసం ప్రయత్నిస్తారా" అనగానే, ఆ యువకుడు "అడగండి" అన్నాడు. ఆ యువతి సిగ్గుపడుతూ వో ప్రక్కగా నిలబడగా ఆ వ్యాఖ్యాత "అమ్మా- మొదటి రెండు ప్రశ్నలకు మీ తెలివితేటలు పనిచేస్తాయి. సినిమాలకి సంబంధించి అడగమంటారా, రాజకీయాలా?" అని అడిగేడు.

"ఏదైనా ఫర్వాలేదు అడగండి" అన్నది ఆమె కొంచెం ధైర్యంగా.

వ్యాఖ్యాత ఆ యువజంటను మొదటి ప్రశ్న సినిమాకి సంబంధించినదే అడిగాడు. ఆ యువతి సరిగానే సమాధానం చెప్పి మిక్సీ బహుమతి పొందింది. రెండవ ప్రశ్న రాజకీయాలకి సంబంధించినది. దానికి కూడా ఆమె కరెక్టుగానే జవాబు చెప్పి 'యాషికా' కెమేరా బహుమతి పొందింది. మూడవ ప్రశ్నకు ఆ యువకుడు జవాబు చెప్పాలి. దీనికి కరెక్టుగా జవాబు చెబితే వాళ్ళకు సింగపూర్ విమాన యాత్రా సౌకర్యం లభిస్తుంది.

వ్యాఖ్యాత మూడవ ప్రశ్నను వదిలాడు "దక్షిణ దేశంలో తొలి మహిళా దర్శకురాలు ఎవరు? ఆమె నటి, గాయకురాలు కూడాను."

ఆ యువకుడు ప్రశ్నకు జవాబు చెప్పేలోగానే, మా శ్రీమతి ఉద్వేగంతో లేచి నిలబడింది.

ఆమెను జబ్బ పుచ్చుకుని లాగి, సీట్లో కూలవేసి, 'మాట్లాడొద్దు' అని హెచ్చరించేలోగానే, "సావిత్రి" అని చెప్పాడా యువకుడు.

"అయ్యో! అయ్యో! సింగపూర్ ట్రిప్పు తగలడి పోయింది కదండీ! ఇంత సింపుల్ ప్రశ్నకి జవాబు తెలియకపోతే ఎలా చెప్పండి" అని మా శ్రీమతి నా చెయ్యి పుచ్చుకుని వాపోవసాగింది... నేనే సరైన సమాధానం చెప్పలేకపోయినట్లు.

వ్యాఖ్యాత "సారీ సర్! కరెక్టు ఆన్సర్ భానుమతి. వచ్చే శతదినోత్సవాలకి మళ్ళీ కలుద్దాం. గుడ్‌నైట్" అంటూ హీరో వైపు తిరిగి "3వ అదృష్టపు జంటను ప్రకటించండి సార్" అన్నాడు.

బల్లపై నున్న కవర్లలో నుంచి ఒక కవరును తీసి "3వ అదృష్టపు జంట నంబరు 17201, 202" అని హీరోగారు చదివారు.

మా శ్రీమతి నా వైపు చూసింది.

నేను సీలింగ్ వైపు చూశాను.

మా శ్రీమతి చిరుబురుమంటూ మొహం మరో వైపు తిప్పుకుంది.

నేను వేదిక వైపు చూడసాగాను. వేదిక వైపు ఒక యువ జంట రావడం చూసి, ఆశ్చర్యంతో మరో సారి కళ్ళు నులుముకుని, మా శ్రీమతి వైపు తిరిగాను.

ఆమె నా మీదకు వంగి "ఆ అమ్మాయి ప్రక్కన వున్నది మన బుజ్జిగాడులాగా వున్నాడే!" అన్నది.

"అవును వాడే" అన్నాను... ఆనందాశ్చర్యాలతో

ఈ లోగా హీరోగారు ఆ అమ్మాయికి వెయ్యి రూపాయిలున్న కవరు అందించడం, ఫోటోలు తియ్యడం, వ్యాఖ్యాత ముందుకొచ్చి ఆ అమ్మాయిని ప్రశ్న అడుగుతాననడం, ఆమె సంసిద్ధతను వ్యక్త పరచడం జరిగి పోయాయి.

ఆ అమ్మాయి అందంగానే వున్నది. ఉత్సాహంగానే వున్నది. మా బుజ్జిగాడు ఆ అమ్మాయి పక్కనే జంకు లేకుండా చిర్నవ్వుతో నిలబడి వున్నాడు.

వ్యాఖ్యాత తన దగ్గరున్న కాగితంలోకి చూసి మొదటి ప్రశ్నను వదిలాడు. "పిల్ల కొట్టిన ఫ్లాష్‌కి కళ్ళు తిరిగిన **X,Y,Z** లు" అంటూ ప్రచారం యివ్వబడిన నవల ఒకటి మీ అభిమాన వారపత్రికలో యీ మధ్య సీరియల్‌గా వచ్చింది. ఆ సీరియల్ నవల పేరు, రచయిత్రి పేరు చెప్పాలి! ప్రశ్నను మళ్ళీ చదువుతాను" అంటూ వ్యాఖ్యాత ప్రశ్నను మళ్ళీ చదివాడు.

ఆ అమ్మాయి చిర్నవ్వుతో "నవల పేరు 'క్లిక్ క్లిక్ క్లిక్'. రచయిత్రి ఆర్. సువర్ణా కన్నన్" అన్నది.

వ్యాఖ్యాత తన చేతిలోని కాగితాన్ని చూసి, "కరెక్టు" అన్నాడు.

హీరోగారు బ్రీఫ్‌కేసులో నుంచి ఓ కవరు తీసి, ముందుకొచ్చిన ఆమె చేతిలో పెడుతూ, "బహుమతి టు-యిన్-వన్ టేపు రికార్డర్. అందులో చెప్పిన షాపులో బహుమతిని రేపు తీసుకోవచ్చును" అన్నాడు.

మా శ్రీమతి ముందు సీట్‌లోని యిల్లాలితో "వాడు మా అబ్బాయే. పెద్దాడు." అని చెప్పేసింది.

"అట్లాగా! ఆ అమ్మాయి మీ కోడలా?" అంటూంది ముందుసీట్లో ఇల్లాలు.

నేను గట్టిగా కాలు తొక్కడంతో మా శ్రీమతి వుత్సాహం చల్లారి, సీట్లో మామూలుగా కూర్చోగల్గింది, సణుగుతూనే.

"రెండవ ప్రశ్న అడగమంటారా?" అన్నాడు వ్యాఖ్యాత.

"ఓ! అడగండి" అన్నది వేదిక మీద అమ్మాయి వుత్సాహంగా.

"తెలుగు చిత్ర రంగంలో 'స్టెప్పు' అనే అపూర్వ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన అద్వితీయ నటుడు ఎవరో చెప్పాలి" అన్నాడు వ్యాఖ్యాత.

ఆమె ఒక్క క్షణం ఆగి, ఆలోచించి, "అక్కినేని నాగేశ్వరరావుగారు" అన్నది.

వ్యాఖ్యాత 'కరెక్టుగా' చెప్పారనడం. హీరోగారు కూడా చప్పట్లు కొడుతూ, "ఇదిగో నమ్మా రెండవ బహుమానం. బ్లాక్ అండ్ వైట్ టి.వి" చెప్పి, కవరు అందించాడు.

మా శ్రీమతి కూడా చప్పట్లు కొడుతూ "చాలా తెలివిగల పిల్లలాగ వున్నదండీ" అన్నది.

"అవును. ఇప్పుడు మన పెద్దాడి తెలివి తేటలు బయటపడతాయి వుండు" అన్నాను.

"వాడికేవండి. వాడు పులి. పులి కడుపున మేకపిల్ల పుడుతుందా? అయితే వెర్రి వెధవ సినిమాలు చూసే వాడు కాదు. వాళ్ళేం ప్రశ్న అడుగుతారో, ఏమో?" అన్నది.

వ్యాఖ్యాత నవ్వుతూ ముందుకొచ్చి "ఇది జాక్‌పాట్ ప్రశ్న. సరియైన సమాధానం చెబితే కాశ్మీర్ విమాన యానం టిక్కట్లు లభిస్తాయి, అడగమంటారా?"

"ఓ... అడిగెయ్యండి" అన్నది ఆ అమ్మాయి ధీమాగా.

"జవాబు చెప్పవలసింది మీరు కాదు. వీరు" అంటూ బుజ్జిగాడిని చూపి "ఏం అడగనా?" అన్నాడు.

"అడగండి" అన్నాడు సీరియస్‌గా మా బుజ్జిగాడు.

నేనూ, మా శ్రీమతి వూపిరి బిగపట్టుకుని కూర్చున్నాం. నాకు ధైర్యం చెప్పడానికన్నట్లు మా శ్రీమతి నా ఎడమ చేతిని తన కుడి చేతిలోనికి తీసుకుని కూర్చుంది. ఆమె ఆదుర్దాకి నాలో నేనే నవ్వుకున్నాను.

హాలంతా నిశ్శబ్దంగా వున్నది. ప్రేక్షకులు కూడా చాలా వుత్కంఠ తో యీ ప్రశ్న, జవాబుల కోసం ఎదురు చూడసాగారు, ఇది ఆఖరు అదృష్టపు జంట అని తెలుసుకుని. అదృష్టం వరిస్తుందా, పారిపోతుందా? సినిమాలోని సస్పెన్సులాగా వుంది. అంతా మా బుజ్జిగాడి సమాధానంపైన ఆధారపడి వుంది.

చేతిలోని కాగితంలోకి చూస్తూ వ్యాఖ్యాత అడిగాడు. "దేశ స్వాతంత్ర్యం కోసం 'శాండర్స్'అనే సార్జెంటును హత్య చేసి, సెంట్రలు అసెంబ్లీ హాలులో బాంబు పేల్చిన నేరానికి వురితీయబడిన విప్లవ వీరులలో ఒక దేశభక్తుడి పేరు చెప్పండి" ప్రశ్నను మళ్ళీ చదివాడు, జాగర్తగా వినండి అంటూ వ్యాఖ్యాత.

మా వాడు గోళ్ళు కొరుక్కుంటూ ఏదో ఆలోచిస్తున్నాడు. ఆ అమ్మాయి వచ్చే నవ్వు ఆపుకుంటూ మా వాడి వైపే చూస్తూ వున్నది.

"ఓరి వాజమ్మా!" అనుకున్నాను అనవసరంగా మా వాడు చేస్తున్న ఆలస్యాన్ని భరించలేని నేను.

మా వాడి ఆలోచన ఏదో తెమలడం లేదు. మా శ్రీమతి ఆదుర్దాగా సీట్లోంచి లేవబోయింది. ఆమెను ఒక్కవూపుతో కుర్చీలో కూలవేసి "మాట్లాడకు" అన్నాను నెమ్మదిగా.

"అయ్యో! అయ్యో! యిది కూడా చెప్పలేడా" అంటూ గొణుగుతోంది మా శ్రీమతి.

వేదిక మీద వున్న ఆ ఝాన్సీ లక్ష్మి మా వాడి కాలును తొక్కి "మీరే. చెప్పండి. ఏమిటాలస్యం?" అన్నది మందహాసంతో.

"అవును.మీరే చెప్పాలి" అన్నాడు వ్యాఖ్యాత చిన్నగా నవ్వేస్తూ.

"నేనా?" అన్నాడు ఆలోచనలోంచి తేరుకున్నట్లు మా వాడు.

"మీరే. పేరు కూడా చెప్పలేరూ?" అన్నది చిరు కోపంతో మా వాడి కళ్ళల్లోకి చూస్తూ ఆ అమ్మాయి.

"పేరే కదా! ఎందుకు చెప్పలేను. భగత్‌సింగ్" అన్నాడు.

"కరెక్టు" అన్నాడు వ్యాఖ్యాత హీరో వైపు తిరిగి.

హాలంతా కరతాళ ధ్వనులతో దద్దరిల్లిపోయింది.

హీరోగారు ముందుకొచ్చి లావుపాటి కవరును మా వాడి చేతిలో పెట్టి "ఇది జాక్‌పాట్ బహుమానం-10 వేల రూపాయిలు. అందులో యిచ్చిన ఎడ్రెస్సుకి వెళితే విమాన యాత్ర ఏర్పాట్లు ట్రావెలు ఏజెంటు చేసి పెడతాడు. విష్ బోత్ ఆఫ్ యు గుడ్ లక్" అంటూ ఇద్దరితో కరచాలనం చేస్తుండగా ఫ్లాష్ బల్బులు జిగేలు మన్నాయి. కరతాళ ధ్వనులు మళ్ళీ మిన్నుముట్టాయి.

అక్కడ గుమికూడిన ఫోటోగ్రాఫర్లను, ప్రెస్సు రిపోర్టర్లను తప్పించుకుని, ఆ అమ్మాయి చేతిని తన చేతిలోకి తీసుకుని త్వరితంగా, హొరవగా, చిర్నవ్వుతో వేదిక దిగాడు-

**మా బుజ్జిగాడు, అనబడే భగత్ సింగ్!**

ఆనందాశ్చర్యాలతో నోళ్ళు తెరచుకుని, ఆ దృశ్యాన్ని అట్లానే చూస్తూ వుండిపోయాము నేను,మా శ్రీమతీ!

## ఎవడు మనిషి?

'నేను హిందువుని','నేను ముస్లిముని','నేను క్రైస్తవుణ్ని'
అన్నారు వారు ఊగుతూ, క్రోధంతో తూగుతూ
హిందువు లాఠీ, మహమ్మదీయుడి చాకూ,
క్రైస్తవుని తుపాకీ కలియబడ్డాయి.
కాళ్ళూ, చేతులూ, తలలు తెగిపడ్డాయి.
రక్తం మడుగైంది! ఊరు శ్మశానమైంది!

హిందువు తల్లీ, ముస్లిము తండ్రీ, క్రైస్తవుడి భార్యా
ఒకే కన్నీరు కార్చారు.
వాళ్ళని ఒకే మట్టిలో మట్టిచేశారు.
ఒకే నీటిలో స్నానం చేశారు.

కాకులూ, గ్రద్దలూ, రాబందులూ
శవాల్ని పొడుచుకు తిన్నాయి
మాకే కుల భేదం లేదంటూ.
కుక్కలూ, నక్కలూ కలిసి భోంచేశాయి
మాకే మత భేదం లేదంటూ.

అంతా అయాక వచ్చాడు
నట భరతుడు! రాజకీయ నాయకుడు!
హిందువుల గుడినీ,ముస్లిముల మసీదునీ, క్రైస్తవుల చర్చినీ
మళ్ళీ కట్టిస్తానన్నాడు.
ఏమీ భయపడవద్దన్నాడు.

అప్పుడు పశువులు, పక్షులు
ముక్కుమీద వ్రేలేసుకున్నాయి.
వీళ్ళంతా హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు అయితే
ఇక మనిషెవడని?

-గన్ను కృష్ణమూర్తి